Aum Sri Sairam

# Sri Sathya Sai Seva Organisations Andhrapradesh

State President

Sri Sathya Sai Saran,
MIG-8,
APHB Colony,
Old Srikakulam,
Srikakulam-532001

---

సర్క్యులర్ నెం. : 04/ఎస్.పి./ఎ.పి./రీ–ఓపెనింగ్ తేది : 17–02–2022

**అఖిల భారత అధ్యక్షుల వారి సూచనలు (వాయిస్ మెస్సేజ్ తేది.15-02-2022)**

**దేశ వ్యాప్తంగా భజనమండలిలు, సమితులు, సేవా కేంద్రముల పున:ప్రారంభం గురించి**

సాయి సోదర సోదరీమణులకు,

సాయిరాం,

ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రములలో "కోవిడ్" పరిస్థితులు సాధారణ స్థాయికి చేరుకోవడం వలన, ఆయా రాష్ట్రాలలో విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్, వివిద కార్యాలయములను పున:ప్రారంభిస్తున్నారు. చాలా కొద్ది రాష్ట్రములలో "కోవిడ్" ప్రోటోకాల్ వారి అవసరములకు అనుగుణంగా అమలు చేస్తున్నారు.

శ్రీ సత్యసాయి సేవా సంస్థల నందు కూడా ఫిబ్రవరి నెల చివరి నుండి అన్ని "భజనమండలిలు, సమితులు, సేవా కేంద్రములు పున:ప్రారంభించాలని కోరుతున్నాను. గతములో నిర్వహించిన విదముగా అన్ని సేవలను, కార్యక్రమములను సాధారణరీతిలో నిర్వహింపవలెను.

గత రెండున్నర సంవత్సరములుగా "కోవిడ్" పరిస్థితుల వలన చాలా కార్యక్రమములను కనీస స్థాయిలో నిర్వహించలేకపోయాము. భక్తులు వ్యక్తిగతముగా పాల్గొనలేకపోయిరి. సేవలనను క్షేత్రస్థాయిలో నిర్వహించలేకపోయిరి.

స్వామివారి కృపతో మరలా అన్ని కార్యక్రమములను పున:ప్రారంభించే అవకాశము కలిగినది. "కోవిడ్" నిబంధనలు అనగా ఎస్.ఎం.ఎస్. – సోషల్ డిస్టెన్సింగ్, మాస్క్, సానిటైజర్ విధానములు పాటిస్తూ అన్ని విభాగముల సేవలను, కార్యక్రమములను ప్రారంభించి వేగవంతం చేయవలెను.

ముఖ్యముగా ఆధ్యాత్మిక విభాగ కార్యక్రమములు, భజనలు, మెడికల్ సేవలు, గ్రామ సేవలు, బాలవికాస్ తరగతులు, గురువుల శిక్షణాతరగతులు, యువత కార్యక్రమములు, నారాయణ సేవలు, వివిధ సేవా కార్యక్రమములు ఫిబ్రవరి నెల చివరి నుండి ప్రారంభించి వేగవంతం చేయవలెను.

అందరకీ ధన్యవాదములు

జై సాయిరాం.

సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో

**(ఆర్.లక్ష్మణరావు)**

**రాష్ట్ర అధ్యక్షులు**

Mobile : 9440168606, Mail ID : sp.ap@ssssoindia.org, rlaxmanarao@rediffmail.com